అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 05 జూలై 2024 పేజీలు : 04

# సీయం చంద్రబాబు వెంట ఢిల్లీ పర్యటనలో మంత్రి పయ్యావుల కేశవ్

## - కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, నితిన్ గడ్కరీతో భేటీ



కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్‌కు వినతిపత్రం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.చిత్రంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీకు వినతిపత్రం అందిస్తున్న ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంట ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. గురువారం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోపాటు కేంద్ర మంత్రులు కె.రాంమోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ తదితరులతో కలిసి కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి పియూష్ గోయల్, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలను కలిసారు. ఈ సందర్భంగా సీయం చంద్రబాబునాయుడు వారికి రాష్ట్ర అవసరాలకు సంబంధించి వినతిపత్రాలు అందజేసి పలు విషయాలపై చర్చించారు.

# అనంత అభివృద్ధికి సహకరించండి

## - ఎమ్మెల్యేను కోరిన మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు - ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికిన కోగటం వేణుగోపాల్‌రెడ్డి





ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న క్లాస్-1 కాంట్రాక్టర్ కోగటం వేణుగోపాల్‌రెడ్డి , ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాలకవర్గం, నగరపాలక సిబ్బంది

**అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త**

అనంత అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌ను నగరపాలక సంస్థ మేయర్ వసీం, కమీషనర్ మేఘస్వరూప్, డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య కోరారు. గురువారం నగరపాలక సంస్థలో సమావేశమందిరంలో అధికారులతో ఎమ్మెల్యే అవసరమైన నిధులు, ఏఏ అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై ఎమ్మెల్యే మాట్లాడారు. వీటిపై అనంతలో డంప్‌యార్డ్ వీలైనంత త్వరగా తరలించి అనంత నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. నగరంలో శాంతినగర్ బోర్డు నుండి నారాయణపురం వెళ్లే దారి అస్వవ్యస్తంగా వుందని డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం ప్రబలుతున్న సీజనల్ వ్యాధులను నియంత్రించాలని, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు.

అలాగే నగరం మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి విడుదల చేయాలని ఎమ్మెల్యేను డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య కోరారు. మొదటి సారిగా నగరపాలక సంస్థకు విచ్చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఆమె కార్యక్రమంలో టిడిపి నాయకులు నలుబోలు మధురాయల్, కార్పోరేటర్ జనబలం బాబా, డిప్యూటి కమీషనర్ సంగం శ్రీనివాసులు, ఎంహెచ్ఒ డాక్టర్ విష్ణుమూర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళీ, టౌన్ ప్లానింగ్ అధికారులు అంజలి, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కాంట్రాక్టర్ కోగటం వేణుగోపాల్‌రెడ్డి స్వాగతం






సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్

ప్రసాద్ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మేఘస్వరూప్ ముందుగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలియచేశారు. నగరపాలక సంస్థ చేపడుతున్న పనులు, సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే అనంత అభివృద్ధి కోసం తరలించే ట్రాక్టర్లకు వినియోగించే డీజిల్ విషయంలో అవినీతి జరుగుతోందని ఆయన కోరారు. అధికారుల్లో పేరుకుపోయిన అవినీతి నియంత్రించాలన్నారు. నగరంలో ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలన్నారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమస్యలపై పూర్తి సహకారం అందిస్తానని, ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం నగరపాలక సంస్థ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ మొదటిసారి నగరపాలక సంస్థకు విచ్చేసిన సందర్భంగా కాంట్రాక్టర్ కోగటం వేణుగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# నాటిన మొక్కలను మహా వృక్షాలను చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త**

నాటిన మొక్కలను మహా వృక్షాలను చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ముందుభాగంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటిక మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని ప్రతిరోజు తప్పనిసరిగా నీరు పోసి పెంచి పెద్దచేయాలన్నారు. మొక్కలను నాటిన అనంతరం వాటిని సంరక్షిస్తామని ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓ జి.వెంకటేష్, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, హార్టికల్చర్ ఏడి శ్రీలక్ష్మి, తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





జిల్లా కలెక్టర్‌కు ఆహ్వాన పత్రి కను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , జిల్లా కలెక్టర్, ఆర్డిఓలను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జులై 4 ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం గూగూడు కుళ్లాయిస్వామి బ్ర హ్మోత్స వాలకు విచ్చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె బ్రహ్మోత్స వాలకు జరుగుతున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. బ్రహ్మోత్స వాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, పారిశుద్ధ్య కార్మికుల సమస్య ఉందని, అదనంగా కేటాయించాలని, వచ్చిన భక్తాదులకు సురక్షితమైన తాగునీరు, కనీస అవసరాలకు నీటి సమస్య ఉందని, వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందించి గూగూడుకు వెళ్లి పరిశీలించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు.

# అల్లూరి స్ఫూర్తిని పురోగమించాలి

## -జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 04, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్వతంత్ర సంగ్రామంలో సాయుధ పోరాటాన్ని ఎంచుకొని బ్రిటీష్ వారి గెండెల్లో దడ పుట్టించడంతో పాటు గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు అల్లూరి సీతారామ రాజు అని, ఆయన స్ఫూర్తిని పురోగమించాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్ స్ హాలు నందు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వభహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జననం, విద్యాభ్యాసం, ఆయన సాయుధ పోరాటానికి ఉసిగొలిపిన పరిస్థితులు, ఆయన సాధించిన విజయాలపై సంయుక్త కలెక్టర్ ప్రజలకు వివరించారు. అనంతరం జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కొరకు త్వరలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, గతంలో జరిగిన సమావేశాల్లో గిరిజన సంక్షేమ అభివృద్ధిలో పురోగతిపై చర్చించిన అంశాలకు సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్ , గిరిజనసంక్షేమఅధికారి మోహన్‌రావు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూం, క్రీడల శాఖ అధికారి ఉదయ్ భాస్కర్ , ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి మల్లీశ్వరీ, బంజార కులాల సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీకేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - ఖాళీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త**

కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుత్తి వద్ద వున్న ప్రధానమంత్రి శ్రీకేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు, అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయంలో ఖాళీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. విద్యాలయంలో 384 సీట్లలో 348 మంది విద్యార్థులు చేరారని మిగిలిన సీట్ల భర్తీకి పబ్లిక్ నోటిఫి కేషన్ ఇవ్వాలన్నారు. కేంద్రీయ విద్యాలయంలో నిర్మాణంలో వున్న ల్యాబ్ పనులు నెలరోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా ఇతర పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సా హించాలన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇందులో వున్న అధ్యాపకుల ఖాళీల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసులురెడ్డి, గుత్తి తహశీల్దార్ భారతి, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణవేణి, ఎంపి శ్రీకేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ మల్కిసబ్, ఫిజిక్స్ పిజిటి శ్రీనివాసన్, యోగ మాస్టర్ కృష్ణ, పేరెంట్ మెంబర్ మాలతి, జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల హైస్కూల్ హెచ్‌ఎం రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుపగనుల్లో ఇరు రాష్ట్రాల అధికారులు





మ్యాప్ ద్వారా మైనింగ్ సరిహద్దులను పరిశీలిస్తున్న ఇరు రాష్ట్రాల అధికారులు, ఇరు రాష్ట్రాల మైనింగ్ సరిహద్దుల్లో సరిహద్దు రాయిని పరిశీలిస్తున్న అధికారులు

**డి.హీరేహాళ్, జూలై 04 ప్రభాతవార్త:**

అటు కర్ణాటక బళ్లారి జిల్లా ఇటు ఆంధ్రప్రదేశ్ అనంతపురంజిల్లాల రెవెన్యూ, ఆటవీశాఖ, గనులు భూగర్భ శాఖ అధికారులు ఇరు రాష్ట్రాల ఇనుప గనుల్లో సరిహద్దు రాళ్లను పరిశీలించారు. గురువారం డి.హీరేహాళ్ హెచ్.సిద్దాపురం సర్వే నెంబర్ 1, మలమనగుడి సర్వే నెంబర్ ఒకటి, కర్ణాటక ప్రాంతం తుమటి సర్వే నెంబర్ 1, విఠలాపురం సర్వే నెంబర్ 1 ఇనుపగనుల్లో ఇరు రాష్ట్రాల అధికారులు చిత్రపటాల అధారంగా సరిహద్దులను పరిశీలించారు. కర్ణాటక ప్రాంతంలోని తుమటి టిఎన్ఆర్, హెచ్ఎం ఇనుపగనులకు సంబంధించిన లీజుల మంజూరుకు సరిహద్దులను తనిఖీ చేయడం జరిగింది. కళ్యాణదుర్గం డివిజనల్ రెవెన్యూ అధికారిని రాణి సుస్మిత ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రాంతంలోని డి.హీరేహాళ్ భాగంలో గనుల సరిహద్దులను అధికారులు పరిశీలించారు. ఆంధ్ర,కర్ణాటక ఇనుప గనుల సరిహద్దులు, సర్వే రాళ్లు సక్రమంగా ఉంటేనే కర్ణాటక గనుల లీజుల యజమానులకు కర్ణాటకలో లీజులు మంజూరు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్ర, కర్ణాటక అధికారులు ఇనుప గనుల్లో బౌండరీ రాళ్లను క్షుణ్ణంగా పరిశీలించి గనుల లీజుల మంజూరుకు ఒప్పందం కుదుర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక పరమైన లావాదేవీల విషయంలో నష్టం జరగరాదన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇరు రాష్ట్రాల ఇనుపగనుల సరిహద్దులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వే విభాగంలో కర్ణాటక అధికారులతో పాటు డి.హీరేహాళ్ తహాసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డి, డివిజనల్ సర్వే విభాగం అధికారులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 04-07-2024 PM 10:01 Page 1



## విద్యాసంస్థల బంద్ విజయవంతం



బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

**హిందూపురం టౌన్, జూలై 4 ప్రభాతవార్త**

నీట్, నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజుకు కేంద్ర బింధువు అయిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. ఎన్‌టిఎ విడుదల చేసిన పరీక్ష ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను వ్యాపారంగా మార్చే విధంగా నీట్ పరీక్షలో పేపర్ లీకేజి చేసి వాళ్ల విద్యాసంస్థలకు సంబంధించిన వారికి ఫస్ట్ మార్కులు తీసుకరావడం కోసం పేపర్ లీకేజీలకు పాల్పడ్డారని ఇది సరైందికాదన్నారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, నరసింహమూర్తి, తరుణ్, వపన్, జయచంద్ర, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**హిందూపురం, జూలై 4 ప్రభాతవార్త**

స్థానిక ఎస్‌డిజిఎస్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. కళాశాలలో వివిధ కోర్సులకు అడ్మిషన్లు పొందే విద్యార్థులు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావునా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జూలై 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4 నుండి 1924 మే 7 మధ్యకాలంలో భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా నిలిచి సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలను అర్పించిన యోధుడన్నారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీష్ వారిని ఢీ కొన్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 4 ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ రామరెడ్డి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యోద్యమ మరిత్రలో అల్లూరి సీతారామరాజు సాగించిన ఉద్యమాల్లో రంప ఉద్యమం ఒక ముఖ్యమైన ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మౌనిక, సుధాకర్, రవిశంకర్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## స్టాఫ్ డయేరియల్ మేడం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం జూలై 04 ప్రభాతవార్త,**



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాజేష్‌కుమార్

మండల కేంద్రంలోని ప్రజల ఇంటివద్దకేవెళ్ళి స్టాఫ్ డయేరియల్ మేడం కార్యక్రమం ద్వారా డయేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించిన డాక్టర్ రాజేష్‌కుమార్ వాంతులు విరేచనాలు వచ్చినప్పుడు ప్రజలు ఓఆర్‌యస్ తీసుకోవాలని అప్పటికి తగ్గకపోతే డాక్టర్‌ను సంప్రదించాలని ప్రజలకు వివరించారు. ప్రతిఒక్కరు పిల్లలకు చేతులు శుభ్రంగా కడుక్కోనేలా చూడాలని ఇంట్లో ఈగలు దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలక్ష్మి, పిహెచ్‌యన్ మేరి అశావర్కర్‌లు పాల్గోన్నారు.

## యంపిడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన యంపిడీఓ దాసానాయక్

**బ్రహ్మసముద్రం జూలై 04 ప్రభాతవార్త,**



మొక్కలు నాటుతున్న ఎంపిడీఓ

మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం గౌరవ కలెక్టర్, సీఈఓ, సీడి డ్వామా అదేశాల మేరకు యంపిడీఓ దాసానాయక్ కార్యాలయ అవరణంలో మొక్కలు నాటారు ప్రజలకు ప్రాణవాయువు అందించే మొక్కలను ప్రతిఒక్కరునాటి వాటి సంరక్షణ భాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నందకిషోర్, యస్ఎ అచ్యుతనంద, టిఎ పండరీష్, బియఫ్‌టి వన్నూరుస్వామి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## తెదేపా తీర్థం పుచ్చుకొన్న జడ్పీపిటీసి ప్రభావతమ్మ



పార్టీకండువావేసి పార్టీలోకి అహ్వానిస్తున్న సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం జూలై 04 ప్రభాతవార్త,**

వైసీపి జడ్‌పిటీసి ప్రభావతమ్మ తన వైసీపి సభ్యత్వానికి రాజీనామ చేసిన సంగంతి తెలిసిందే గురువారం కళ్యాణదుర్గం యంఎల్ఎ అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో కళ్యాణదుర్గంలో ప్రజావేదికవద్ద జడ్‌పిటీపి ప్రభాతవమ్మ తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రభావతమ్మకు తెదేపా కండువావేసి యంఎల్ఎ అమిలినేని సురేంద్రబాబు సాదరంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వినర్ శ్రీరాములు, సర్పంచ్ సందీప్, వనితమల్లికార్జున. బీటీపి కుడికాలువ మాజి అధ్యక్షుడు సుబాన్, గొంచిరెడ్డిపల్లి వన్నూరుస్వామి, భైరసముద్రం లింగన్న, రామ్మోహన్‌చౌదరి, భైరసముద్రం లక్ష్మన్న, తదితరులు కార్యకర్తలు పాల్గోని జడ్‌పిటీసికి స్వాగతం పలికారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సలహాలు అందించండి....



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ అల్లాబకాష్

**రాయదుర్గం రూరల్, జూలై 04 ప్రభాతవార్త:**

వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా మండలంలో ఉన్న పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఎఎన్ఎంలు గ్రామాల్లోనే ఉండి ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందించాలని ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఎఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం నందు గ్రామాల్లో చేపట్టాల్సిన పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు డయేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సలహాలు, సూచనలు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కే.రంగనాయకులు, 19గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా పై ప్రజలకు అవగాహన...




అవగాహన కలిస్తున్న ఆశ, అంగన్వాడీ వర్కర్లు....

**రాయదుర్గం రూరల్, జూలై 04 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని టి.వీరాపురం గ్రామంలో డయేరియా కార్యక్రమంలో భాగంగా డయేరియా ప్రబలకుండా ఆశ, అంగన్వాడీ వర్కర్లు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయేరియా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు విస్తృత అవగాహన కలిగిఉండాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అన్నం తినేముందు ప్రతిసారి చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని, ఇంటి చుట్టు చెత్తా చెదారం గానీ, నీటిని నిలువ ఉంచడం కానీ చేయకూదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ రాధ, ఎమ్మెల్ హెచ్‌పి మహాలక్ష్మి, ఆశావర్కర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ చేస్తున్న విద్యార్థి సంఘాలను అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం...




విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు...

**రాయదుర్గం, జూలై 04 ప్రభాతవార్త:**

నీట్ పరీక్షపై జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని ఐఖ్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్‌కు పిలుపు మేరకు నియోజక వర్గంలో బంద్ చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. గురువారం పట్టణంలోని భారత్‌బంద్‌లో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్‌పరీక్ష నిర్వహించే నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని భాధిత విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్నా స్పందన లేదన్నారు. ఎన్‌టిఎను పునరుద్దరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామనిగానీ, నీట్‌పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని చెప్పలేదని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రాల లీక్‌కు కారణమైన ఎన్‌టిఎను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలన్నారు. నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలన్నారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేకూరే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బంగి శివ, ఆంజినేయులు, అనిల్, లోకేష్, గౌతమ్, వెంకి, కార్తీక్, దాదాపీర్, వినయ్, జోసెఫ్, వీరేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో డీలర్ పై కేసు

**రాయదుర్గం, జూలై 04 ప్రభాతవార్త: :**

బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో ఉన్న ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోను లీగల్ మెట్రాలజీ గుంతకల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో షాప్‌నెంబర్ 3లోబియ్యం తూకాలను పరిశీలించారు. డీలర్ ఓ ఇద్దరికి 25కేజీల బియ్యం తూకంవేసి ఇవ్వగా దానిని తిరిగి పరిశీలించగా 23కేజీలు మాత్రమే ఉన్నట్లు తెలిసిందన్నారు. రెండు కేజీలు తక్కువ తుకంతో మోసం చేసినందుకు అతడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన వైకాపా కౌన్సిలర్లు...



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కలిసిన వైకాపా కౌన్సిలర్లు

**రాయదుర్గం, జూలై 04 ప్రభాతవార్త:**

పట్టణంలో ఉన్న వైయస్ఆర్‌సీపీ పార్టీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మరియు 16మంది పట్టణ కౌన్సిలర్లు గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్‌యదవ్, కౌన్సిలర్లు గోవిందరాజులు, సంజీవ, శ్రీనివాసులు, పెద్దవన్నూరప్ప తదితరులు ఎమ్మెల్యేను కలవడంతో మిగిలిన కౌన్సిలర్లు ఆశ్చర్యానికి గురైయ్యారు. అనంతరం వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ రాయదుర్గం అభివృద్ధికి అన్ని రకాల సహకరిస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇలా ఉంటే డయేరియా ప్రభలదా



కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్లపై వెళుతున్న దృశ్యం...

**రాయదుర్గం, జూలై 04 ప్రభాతవార్త:**

పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో ఉన్న శాంతినగర్ మరియు కోటలోని కుమ్మరివీధి తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు ఇళ్ల ముందే పారుతూ దుర్గంధం వెదజల్లుతోందని ఆయా కాలనీప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఓ వైపు వివిధ ప్రాంతాలలో డయేరియా కేసులు విజృంభిస్తున్న తరుణంలో అవగాహన కల్పించాల్సిన అధికారులే పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. కోటలోని కుమ్మరివీధిలో పారిశుద్ధ్య కార్మికులు కాలనీలో ఉన్న డ్రైనేజీలను సక్రమంగా శుభ్రం చేయడం లేదని, అలాగే ఒక్కడిక్కడ చెత్తా చేదారం పేరుకుపోయి దోమలు కుప్పలు కుప్పలుగా వ్యాపిస్తున్నాయన్నారు. కాలనీలో ఎక్కడపడితే పడిపోయిన ఇళ్లు ఉన్నాయని, ఎన్నిసార్లు ఆ ఇళ్ల యజమానులకు చెప్పినా వాటిని శుభ్రం చేయడం లేదని, కనీసం మున్సిపల్ అధికారులైనా పట్టించుకొని ఆ స్థల యజమానులకు చెప్పి శుభ్రం చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కనీసం మా కాలనీలోనైనా డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇవన్ని జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం గదని, మా సమస్యలను పరిష్కరించాలని ఆయా కాలనీ వారు వాపోయారు.

## పరిశుభ్రతకు బ్లీచింగ్‌పౌరడ్ చల్లిన స్వచ్ఛభారత్ కార్మికులు



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న స్వచ్ఛభారత్‌కార్మికులు

**బెలుగుప్ప, జూలై 4 ప్రభాతవార్త**

బెలుగుప్ప పంచాయితీ కేంద్రంలో పని చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రెటరీ వెంకటేషులు మాట్లాడుతూ.. బెలుగుప్ప గ్రామంలో అన్ని ఎస్సీ కాలనీల్లో డ్రైనేజీలు, నీటి నిల్వ ఉన్న ప్రదేశాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలకు సూచించారు. అందులో భాగంగా నీటిని నిల్వ ఉంచుకోరాదని, ప్రతి శుక్రవారం డ్రై డేని పాటించాలని సూచించారు. పిల్లలు, విద్యార్థులు, ప్రజలు కలుషితమైన నీరు తాగకుండా కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ వెంకటేషులు, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి..

### - గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంజినేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆంజినేయులు

**కణేకల్లు, జూలై 04 ప్రభాతవార్త:**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కణేకల్లు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇ.ఆంజినేయులు పిలుపునిచ్చారు. గురువారం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆంజినేయులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్‌లో పుట్టడం, అందులోనూ మన తెలుగువాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. శ్రీ అల్లూరి సీతారామరాజు తిరిగిన ఆ కొండ ప్రాంతాలు ఆ గిరిజనులు చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆయన దేశభక్తి ఈనాడు తరానికి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు శ్రీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో వెనుకబడిన కులాల వారికి తమ వంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కాలేజ్ అధ్యాపకులు రమేష్, ధనుంజయ, రవినయ్ రామాంజినేయులు, అన్వర్ బాష, వెంకటేశులు, శైలజ, వరలక్ష్మి, నాగ ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**గోరంట్ల జూలై 04 ప్రభాతవార్త**



విద్యార్థులతో పాటు ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు.

పట్టణంలోని రాజీవ్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల నందు అతిసార వ్యాధి మరియు సీజనల్ వ్యాధుల పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు అతిసార వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను శుభ్రం చేసుకొవడం గురించి మరియు పరిసరాల శుభ్రం చేసుకోండం గురించి తెలియజేశారు. ఎవరికైనా అతిసారా వ్యాధి వచ్చిన యడల వెంటనే ఆరోగ్య సిబ్బందికి సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి చైత్ర ఏఎన్ఎంబి శాంత పాఠశాల ప్రధానోపాధ్యయులు ఉపారాణి, ఉపాధ్యాయులు నాగరాజు, నిర్మలాదేవి, ఈశ్వరప్ప. శకుంతల మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ బిల్లులు మంజూరు చేయాలంటూ వినతి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కంబదూరు, జూలై 4 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా గత రెండు నెలల క్రితం ఉపాధిహామీ పథకం కింద చేసిన పనులకు సంబంధించి కూలీలకు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ దళిత గిరిజన సంఘాల మండల అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో గురువారం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆంజినేయులుకు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో నిరుపేద కుటుంబాలు ఉపాధి హామీ పథకంపై ఆధారపడి జీవిస్తున్నారని బిల్లులు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, జేఏసీ మండల ఉపాధ్యక్షులు గోపాల్, నరసింహులు, ర ఆమాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల అశ్రద్ధ వద్దు

### - ఎంపిడిఓ సాల్మాన్ రాజ్



హాస్టల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**కంబదూరు, జూలై 4 ప్రభాతవార్త**

మండలంలో ఉనన్న ప్రభుత్వ హాస్టల్స్‌ను అధికారులు గురువారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంబదూరు మండలంలోని నూతిమడుగు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్స్‌లో మౌలిక వసతులను ఎంపిడిఓ సల్మాన్‌రాజ్ రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన కూరగాయలను విద్యార్థులకు వండి వడ్డించాలని వార్డెన్లకు సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా బాలికలు ఉన్న హాస్టల్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చయోలన్నారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉన్న మౌలిక వసతులను గుర్తించి, అక్కడున్న విద్యార్థినీ విద్యార్థుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు వారు తెలిపారు.

## బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహాసీల్దార్

**రాయదుర్గం, జూలై 04 ప్రభాతవార్త:**



రికార్డులను పరిశీలిస్తున్న తహాసీల్దార్ చిట్టిబాబు

పట్టణంలోని బీసీ హాస్టల్‌ను గురువారం తహాసీల్దార్ చిట్టిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం హాస్టల్‌లో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో వంట గదిని సైతం ఆయన సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డన్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితంగా డిఎస్సీ కోచింగ్.. అభినందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 4 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం రాజకీయ చరిత్రలోనే విద్యకు పెద్ద పీట వేసి దాదాపు 1000 మందికిపైగా ఉచిత డిఎస్సీ కోచింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థుల తల్లిదండ్రులు తెలియజేస్తూ బయటకు మా పిల్లలను కోచింగ్ పంపాలంటే వేలకు వేలు ఫీజులు కట్టి పంపాల్సినపరిస్థితి ఉండేది. ఎమ్మెల్యే మొదటి ప్రాధాన్యతగా నిరుద్యోగ యువతకు ఉద్యోగం అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న సందర్భంగా డిఎస్సీ కోచింగ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోచింగ్ అందిస్తున్న తీరును సందర్శించి అభినందించారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సహాయం

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 4 ప్రభాతవార్త**



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఎన్నికల ముందు హామీ ఇచ్చారు.. సహాయం చేస్తారని అన్న అని గుర్తు చేయగానే అక్షరాలా మూడు లక్షలు ఇచ్చి భవిష్యత్‌లో అవసరం అయితే ఇంకా సహాయం చేస్తానని హామీ ఇచ్చిన మనసున్న మారాజు మా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అని గిరిష్‌కుమార్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా తప్పకుండా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అప్పుడు మాట ప్రకారం గురువారం ప్రజా వేదిక వద్ద గిరీష్ కుటుంబ సభ్యులకు 3 లక్షలు ఆర్థిక సహాయం చేసి వీడియో కాల్‌లో గిరీష్‌కుమార్‌ను పలకరించి ఆరోగ్యం జాగ్రత్త బాగా చూయించుకో మంచి డాక్టర్ వద్ద అని సూచించారు. ఎన్నికల్లో గెలిస్తే ఇచ్చిన హామీలు మరిచిపోయే ఈ కాలంలో సురేంద్ర మాకు గెలిచినా తర్వాత 3 లక్షలు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని గిరీష్ కుటుంబ సబ్యులు, స్వర్ణకారుల సంఘం వారు హర్షం వ్యక్తం చేశారు.

## గురు పౌర్ణమి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ షిర్డిసాయి బాబా సేవా సంఘం (వేమన టెలిఫోన్ భవన్) ఆధ్వర్యంలో ఈ నెల 21న గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చనున్నట్లు అధ్యక్షులు వి.జయచంద్ర చౌదరి తెలిపారు. గురువారం మంది రంలో ఏర్పాటు చేసిన పత్రికల సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు గురు పౌర్ణమి మహోత్సవ ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భ ంగా మందిరం అధ్యక్షులు వి.జయచంద్ర చౌదరి మాట్లాడుతూ.. గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఉదయం కాగడా హారతి, మంగళస్నానం, విష్ణు సహస్ర నామం, మహా మంగళ హారతి, సామూహిక శ్రీ సాయిసత్య వ్రతాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందన్నారు. సాయంత్రం ధూప్ హారతి, పల్లకీ సేవ, శేజా హారతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అరవింద శిక్షణాలయం వారిచే నృత్య నీరాజనం కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో నాట్యమ యూరి పురస్కారం పొందిన కుమారి హారితకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా సేవా సంఘం ఉపాధ్యక్షులు పసుపులేటి కృష్ణ మూర్తి, కార్యదర్శి ఆర్‌జే వెంకటస్వామి, కోశాధికారి నాగనంద గుప్తా, కమిటీ సభ్యులు రాఘవేంద్ర గుప్తా, మేడ వెంకటేశ్వర్లు, టి.రవీంధ్రనాథ్, భార్గవ్, కృష్ణ, కె.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



గురుపౌర్ణమి ఆహ్వానపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

## నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ విజయవంతం

### - ఎస్‌టిఏ సంస్థను రద్దు చేయాలి

అనంతపురం న్యూటౌన్, జులై 4 ప్రభాతవార్త

నీట్ పరీక్షను రద్దు చేయాలని గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ అనంతపురం నగరంలో విజయవంతం అవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుమల నరేష్ పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, విఎస్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్, ఏపిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయికుమార్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుంచి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీ సుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థి సంఘాల నాయకులు రమణ య్య, ప్రతిభాభారతి, మంజునాథ్, ఉమా మహేష్, వంశీ, హరి కృష్ణ, సోము, నాని ఓబులేష్, బ ఆలకృష్ణ, పవన్, రారాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నేతలు

## విద్యా-పాఠశాల విద్య-సమస్యలు లేని విద్యా వ్యవస్థ రూపకల్పనకు కృషి చేయండి

### - విద్యాశాఖ మంత్రిని కోరిన కరణం హరికృష్ణ

అనంతపురం న్యూటౌన్, జులై 4 ప్రభాతవార్త

విద్యా, పాఠశాల విద్యలో సమస్యలు లేని విద్యా వ్యవస్థ రూపకల్పనకు కృషి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేత కరణం హరికృష్ణ కోరారు. గురువారం మంత్రి లోకేష్‌ను కలిసిన సందర్భంగా పలు విషయాలను తెలియజేశారు. విద్యా వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను(జిల్లా పరిషత్, ప్రభుత్వ, నగర/పురపాలక, సాంఘీక సంక్షేమ, గురుకుల, ఆదర్శ, కెజిబివి పాఠశాలలు) ఒక గొడుగు కిందకు తీసుకురావాలి, సిపిఎస్ రద్దు చేస్తూ ఓపియస్ పునరుద్దరించాలి, సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి, కేంద్రం ఇచ్చిన మెమో 57 మప్రకారం 2003 డిఎస్సీ వారికి ఓపిఎస్ వర్తింప చేయాలి, గత ముఖ్య కార్యదర్శిచే చిన్న చిన్న కారణాల చేత ఉపాధ్యాయులకు కోత కోయబడిన ఇంక్రిమెంట్లను పునరుద్దరించాలి, ఎన్నికల డ్యూటీలో హాజరు కాలేదని కర్నూలులో సస్పెండ్ కాబడిన ఉద్యోగ, గుపాధ్యాయుల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి వంటి తదితర డిమాండ్లను కోరారు.



నారా లోకేష్‌తో కరణం హరికృష్ణ

## స్వర్గీయ అల్లూరి సీతారామరాజు పోరాటం దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్ఫూర్తిగా ఉంటుంది - వెంకట శివుడు యాదవ్

అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో

బ్రిటీష్ పాలకుల ఆకృత్యాలపై పోరాడిన విప్లవయోధుడు, మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశం స్వతంత్రం కోసం బ్రిటీష్ వారిపై సీతారామరాజు పోరాడిన తీరు దేశం ఎప్పటికీ మరచిపోదు. ధైర్యంగా బ్రిటీష్ వారి ఎదురుగా నిల బడి గుండెలు చూపిస్తూ పోరాడారన్నారు. బ్రిటీష్ తుపాకీ గుళ్లకు నేలకొరి గారన్నారు.

సీతారామరాజు ఎప్పుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటా రని వెంకటశివుడు యా దవ్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమ ంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, ఏపి రాష్ట్ర కార్యద ర్శిలు టి.ఆదినారాయణ, జి.ఆ దెన్న, నటేష్‌చౌదరి, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## అమరావతి నిర్మాణానికి టిడిపి నాయకులు ఆర్థిక సాయం

### - నాయకులను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్,జూలై 04 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణానికి అనంత రూరల్ మండలం మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్,మండల ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు,భాష,లక్ష్మీదేవమ్మ,రామాంజినమ్మతో పాటు చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు మాజీ మంత్రి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు రూ.40 వేలు అందజేశారు. అమరావతి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన వారికి పరిటాల అభినందించారు. గత ఐదు సంవత్సరాల కాలం అంత జగన్ ఏపి ప్రజలకు రాజధాని లేకుండా చేశారని ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు సిఎం అయిన తరువాత మళ్లీ మనకు అద్భుతమైన రాజధాని నిర్మాణ మవుతుందన్నారు. ఇప్పటికే రాజధాని నిర్మాణం కోసం ఎంతోంది ఆర్థిక సాయం అం దజేయడం జరుగుతుంద న్నారు.



పరిటాల సునీతకు ఆర్థిక సహాయం అందజేస్తున్న రూరల్ టిడిపి నాయకులు

## టెట్, డిఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి

### - ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులకు న్నవించిన ఎస్.గైబువల్లీ

అనంతపురం న్యూటౌన్, జులై 4 ప్రభాతవార్త

టెట్ డిఎస్సీ పరీక్షల నిర్వహణకు 90 రోజుల గడువు ఇవ్వాలని విద్యాశాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.గైబువల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెట్, డిఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించడం వలన ఒకే క్యాటగిరికి చెందిన అభ్యర్థులకు వేరువేరుగా ప్రశ్నపత్రాలు వస్తాయని, పరీక్షలు నిర్వహణ దాదాపు 15 రోజులు పడుతుంది. పరీక్షా కేంద్రాలు లేక గతంలో వేరే రాష్ట్రా లకు వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసాలు ఓర్చి అభ్యర్థులు టెట్ పరీక్షలు రాయ వలసి వచ్చిందని అంతేకాకుండా కొంత మందికి ప్రశ్నా పత్రం సులభంగా, కొంత మందికి కఠినంగా ఇవ్వడం జరిగిందనిన దీని వలన సులభంగా ప్రశ్నపత్రం వచ్చిన అభ్యర్థులకు ఎక్కువ మార్కులు కఠినం గా ప్రశ్నా పత్రం వచ్చిన వారికి మార్కులు తకు ఉకవ రావడం జరిగింది. కావున ఒకే కేటగిరి, ఒకే సబ్జెక్టునకు పరీక్షలు రాసే టెట్, డిఎస్సీ అభ్యర్థులకు సమాన న్యాయం జరగాలంటే ఆఫ్‌లైన్ పరీక్ష నిర్వహిం చాలని పత్రికా ముఖంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునా యుడుకి, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి విన్నవించారు.




ఎస్.గైబువల్లి

## వంగవీటి మోహన రంగ జయంతి వేడుకలు

అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో

స్వర్గీయ వంగవీటి మోహన రంగ జయంతి వేడుకల్లో అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని స్థానిక మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌తోపాటు టిడిపి- జనసేన-బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వంగవీటి రంగ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృందం

బుక్కరాయసముద్రం, జూలై 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి గ్రామంలో జరుగుచున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న ఫారంమ్ ఫాండ్ పనులను గురువారం కేంద్ర జలశక్తి అభియాన్ బృంద సభ్యులు సెంట్రల్ నోడల్ ఆఫీసర్ అరులనందన్ డైరెక్టర్ ఐడిఏఎస్ తోపాటు టెక్నికల్ ఆఫీసర్ షరీఫ్‌ఖాన్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, క్షేత్ర స్థాయిలో పరిశీలిచారు.అనంతరం కూలీలను ఏమైన సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో బుక్కరాయసముద్రం క్లస్టర్ ఇన్‌చార్జ్ ఏపీడి శైలజ, ఎపిఓలు,టెక్నికల్ అసిస్టెంట్లు,పీల్డుఅసిసెంట్లు ఉపాది కూలీలు తదితిరులు పాల్గొన్నారు.



ఉపాదిపనులను పరిశీలిస్తున్న కేంద్ర జలశక్తి అభియాన్ బృందం

## సెలవులో కక్కలపల్లికాలనీ ఇన్‌చార్జ్ కార్యదర్శి

అనంతపురం రూరల్, జూలై 04 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మినారాయణ సెలవులో వెళడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించి ఫించన్‌దారులకు ఫెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అనంత రూరల్ మండలంలోని పంచాయితీ కార్యదర్శులు అందరు ఉదయం 6 గంటలకే గ్రామాలకు వెళ్లి ఫించన్‌దారులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వఇచారు. అయితే కక్కలపల్లి కాలనీ ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శి అయిన లక్ష్మినారాయణ మాత్రం వీటికి విరుద్దంగా ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నకుండా అదే రోజు పంచాయితీలో గ్రామ సభ నిర్వహించడంతో స్థానిక టిడిపి నాయకులు అక్కడకు వెళ్లి గ్రామ సభను వాయిద వేసి ఈ రోజు పెన్షన్ల కార్యక్రమం నిర్వహించాలని కోరగా ఆయన నేను గ్రామ సభ వాయిద వేసే ప్రసక్తే లేదని ఏమిచేకుంటారో చేసుకోండి అని వారితో వాదించడంతో వారు ఈ విషయంను ఎమ్మెల్యే, జిల్లా,మండల అదికారుల దృష్టికి తీసుకపోవడంతో ప్రభుత్వ ఆదేశాలను పాటించకుడా విధులు నిర్వహించినందుకు అధికారులు ఎక్కడా చర్యలు తీసుకుని సస్పెండ్ చేస్తారో అనే ఉద్దేశ్యంతో ఆయన సెలవు పెట్టి వెళ్లిన్నట్లు స్థానిక టిడిపి నాయకులు తెలియజేశారు.

## ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

అనంతపురం రూరల్, జూలై 04 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత,రాయ దుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌ను జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో పాస్టర్లుమార్క్, ఆనంద్, రూపస్ కుమార్ ,జహా ంగీర్ జాషువా, శాంత వర్దన్, హరి,సతీష్ డాని యల్‌లు ఎమ్మెల్యేలను గురువారం వారి కార్యా లయల్లో మర్యాపుర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎమ్మెల్యేలకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న పాస్టర్స్.

## పుట్టుకతో వచ్చే లోపాలపై వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 4 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నాల్గవ బ్యాచ్‌లో పట్టణ, సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా సర్వజన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలపై ఒకరోజు వైద్య ఆరోగ్యశాఖ కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డాక్టర్ ఈబి.దేవి ప్రారంభించారు. ఇందులో పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడం తల నుండి పాదం వరకు చేసే పరీక్ష విధానం అప్పుడే పట్టిన నవజాత శిశువు వయసు నుండి అంగన్‌వాడి, కళాశాల విద్యార్థుల వరకు వైద్యపరీక్షలు నిర్వహించి పోషకాహార పెరుగుదల లోపాలు, జన్యుపరమైన లోపాలు, వైకల్యాలు, బరువు తక్కువ గల పిల్లలు, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మెల్లకన్ను, గ్రహణమొర్రి, వంకరపాదాలు, కంటి శుక్లాలు, వినికిడి లోపం, గుండె సంబంధిత వ్యాధులు తదితర వాటి గురించి సత్వర చికిత్స అందించుట ముఖ్య లక్షణంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయలేని వారికి ప్రభుత్వాసుపత్రిలోని త్వరిత చికిత్స కేంద్రానికి నెంబర్ 99 ఒపి కేంద్రానికి రెఫర్ చేయాలన్నారు. తదుపరి త్వరిత చికిత్స కేంద్రంలో స్క్రీనింగ్ నిర్వహించి తగు విధంగా చికిత్సలు ఫిజియోథెరపీ రిహబిలిటేషన్ సర్వీసులను అందిస్తున్నామన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించడం అందులో వివికిడిలోపం, మెల్లకన్ను, కంటి రెటీనా, పెదవి, నోరు, గుండె పనితీరులోపం వంటి పిల్లలకు దాదాపు 8 నుండి 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. వినికిడి లోపం వున్న వారికి వినికిడి పరికరాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అడాలసెంట్ బాల, బాలికలకు ప్రత్యేక స్నేహపూరిత క్లీనిక్‌ను నిర్వహించాలని, బడి బయట వున్న కౌమార బాలికలకు అనీమియా వ్యాధి, హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఇంటి వద్దనే నీలం రంగు ఐరన్ ట్యాబ్లెట్లు నెలకు సరిపడా ఇవ్వాలని, నెలకు ఒక్కసారైనా విద్యాధికారి తన పరిధిలోని విద్యాలయాల్లో మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించాలని, అలాగే అన్ని అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు మెడికల్ స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నారాయణస్వామి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీవిద్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లీశ్వరి, డిఇసి మేనేజర్ డి.రజిత, సిబ్బంది పాల్గొన్నారు.





శిక్షణ ఇస్తున్న దృశ్యం

## జీవో నెబర్ 117ను వెంటనే రద్దు చేయాలి

శ్రీసత్యసాయిజిల్లా, జులై 04, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి, బీడుపల్లి, పెడపల్లి, నిడుమామిడి, ప్రశాంతి గ్రామ్ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వాన్ని ప్రారంభించడంతో అక్కడి సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ యాప్‌ల భారాన్ని తగ్గించాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు కూడా ఓపిఎస్ అమలు చేయాలని, అవసరమున్న చోట ఉపాధ్యాయులకు కేటాయించిన సర్దుబాట్లు చేయాలని, పాఠశాలల గ్రాంట్‌లను సకాలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్, వెంగమనారయుడు, మండల అధ్యక్షులు శ్రీనివా సులు, కౌన్సిలర్ వెంకటరావు నాయక్, నాగేంద్ర, చిన్ననాయక్, ఈశ్వర్ రెడ్డి, హెచ్ఎం వెంకటనాయుడు, మనోహర్, వినోద్ బాబు,ప్రభాకర్ రెడ్డి, ఆదినారాయణ, స్వర్ణలత, ఉమాదేవి, గిరిస్వామి, బాబు హరి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న ఎస్‌టియు నాయకులు

## విష జ్వరాలపై విద్యార్థులకు అవగాహన

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

మండలపరిధిలోని సి.బండ మీద పల్లి గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు, గ్రామస్తులకు మండల వైద్యాధికారి శంకం నాయక్ ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి, మలేరియా, డెంగ్యూ తదితర విష జ్వరాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా డయేరియా వ్యాధి లక్షణాలు,చికిత్స తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వాల్‌పోస్టర్ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శోభ, పాఠశాల సిబ్బంది, హెల్త్ సూపర్‌వై జర్ అశ్వర్థనారాయణ, హెల్త్ ప్రొవైడర్ అప్సరభాను, ఎఎన్ఎం హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

## ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 4 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీనివాస్‌నగర్‌లో వున్న సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడు కలకు సంఘం అధ్యక్షులు మున్నానగర్ శంకరయ్య, మాజీ అధ్యక్షులు పాముదాయి వెంకటేశులు హాజరై రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వంగవీటి మోహన్‌రంగా కాపు జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమ ంలో పున్నం విజయభాస్కర్, సురేష్, కృష్ణమూర్తి, వెంకట రాముడు, గుత్తి మధుసూదన్, రామాంజినేయులు, గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, గురుమూర్తి, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



వంగవీటి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

## శివాలయంలో మాసశివరాత్రి పూజలు

తాడిపత్రిఅర్బన్, జూలై 4 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాసశివరాత్రి పూజలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ప్రధాన అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వావారిని వివిధ రకాల పుష్పా లతో ప్రత్యే క ంగా అలంకరించి పంచహార తులతో పూజ లు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జూలై 4 ప్రభాతవార్త

తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆసుపత్రిపాలెం సెక్టార్‌లో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడు కలను ఘనంగా నిర్వహిం చా రు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన విధానాన్ని అంగన్‌వాడి కార్యకర్తలు చిన్నారులకు వివరించారు. అదేవిధంగా ఆయన పోరాటాలను బావి భారత పౌరులు గుర్తుంచుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు తెలియచేశారు. అలాగే పలువురు చిన్నారులు అల్లూరి సీతారామరాజు వేష దారణలో అందరిని ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో వడ్లపాలెం, ఆసుపత్రిపాలెం -1,2, కాల్వ గడ్డ-1,2, విజయనగర్‌కాలనీ, మంగళకాలనీ, సుగాలికాలనీకి చెందిన అం గన్‌వాడి కార్యకర్తలు లలిత, ప్రసన్నలక్ష్మీ, భాగ్యలక్ష్మి, మహేశ్వరి, చంద్రా వతి, మాధురి, లక్ష్మీ, సురేఖ, అంగన్‌వాడి ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజుకు నివాళులు అర్పిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL
[1st ADDL DISTRICT JUDGE: ANANTAPURAMU]
M.V.OP.NO. 224/2023

Between: K.Vanithamma @K.Vanitha ....Petitioner.
And
1) B.Sivaiah. 2)The Oriental Insurance. Co. Ltd. Anantapur. 3) S.Nizamoddin. ...Respondents.

To: R1- B.Sivaiah S/o B.Naganna residing at D.NO:16-697, Umanagar Anantapur town. Whereas the above named petitioner has/have made an application to this court for grant of compensation against you, You are hereby wanted to appear in the court in person or by a pleader duly instructed on the day of 23-07-2024 at 10.30 A.M in the forenoon to show cause against the application, failing which they said application will heard and determined exparte.

D.V.Vali, P.SRINIVASULU
Advocates for petitioner. Cell:818181 2999.

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకి సేవ

యల్లనూరు, జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యా హ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

## శ్రీకాలబైరవస్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభం

పుట్లూరు, జూలై 4 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలో వెలసిన శ్రీకాలభైరవస్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ నిర్మాణానికి పునాదులు వేయడం జరిగింది. దాదాపు కోటి రూపాయల అంచనా వ్యయంతో ఆల యాన్ని పునర్‌నిర్మించను న్నారు. ఈ పనులను దేవాదాయశాఖ ఏఇ హరిత పరిశీలించి పనులు నాణ్యతగా వుండేలా చూడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

యాడికి, జూలై 4 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గురు వారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఆయా పాఠశాలల యాజమాన్యం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తేవాలని బ్రిటీష్ వారితో అల్లూరి సీతారామ రాజు పోరాడిన విధానం గురించి ఆయన బాల్యం, జీవిత చరిత్ర గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయల చెరువు అంగన్‌వాడి కేంద్రంలో పలు వురు విద్యార్థులు ఆలూరి సీతారామరాజు వేషదారణతో పలువురిని విశేషంగా ఆకట్టుకున్నారు.



అల్లూరి సీతారామరాజు వేషదారణలో చిన్నారి

04ATP04_04ATP04.qxd 04-07-2024 PM 10:31 Page 1



# జగద్గురు బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని, మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత కాపు

కళ్యాణదుర్గం టౌన్, జులై 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం బళ్లారి రోడ్డులోని కాలనీకి బసవేశ్వర నగర్‌గా నామకరణం చేసి అక్కడ ఆర్చ్ వద్ద జగద్గురు శ్రీ బసవేశ్వర విగ్రహాన్ని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు, బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కరణం పంపన్న కుమారుడు కరణం రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు జగద్గురు బసవేశ్వర విగ్రహ దాతలు కాగా విగ్రహావిష్కరణ అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు, బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి, విరక్తి గవిమఠం పీఠాధిపతి కళ్యాణస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నామీద ఈ ప్రాంత ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పకుండా అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా.. ఆ బసవేశ్వరుడి ఆశీస్సులతో ఎన్నికల ముందు భూమి పూజ చేసి నేడు ఎమ్మెల్యేగా ఆ బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



జగద్గురు బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# అల్లూరి వలె ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎన్నికల్లో పోరాడారు

## - బ్రిటీష్‌ప్రభుత్వాన్ని వెళ్లగొట్టినట్టే జగన్ ప్రభుత్వాన్ని పంపించారు - మన్యం వీరుడు అల్లూరి పోరాటం ఎప్పటికీ స్పూర్తిగా ఉంటుంది - అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జులై 4 ప్రభాతవార్త

బ్రిటీష్ వారిపై మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం చేసిన తీరులోనే గత ఐదేళ్లు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పోరాడారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో విప్లవ యోధుడు, మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంఅలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బ్రిటీష్ వారు ఆరోజుల్లో మనపై చేసిన దాడులు, ఆకృత్యాలకు తిరగబడ్డ తొలి విప్లవ నాయకుడు అల్లూరి అని అన్నారు. ఆయన ఆ రోజు బ్రిటీష్ వారి తుపాకి గుండ్లకు ఎదురెళ్లి నిలిచారని అన్నారు.

ఆయన ఇచ్చిన స్పూర్తితో ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు తయారయ్యారని అన్నారు. ఏపీలో కూడా ఒక రాక్షస పాలనపైప్రతి టిడిపి సైనికుడు పోరాడారని, అప్పటి బ్రిటీష్ ప్రభుత్వాన్ని సాగనంపినట్టే, ఇక్కడ కూడా జగన్ ప్రభుత్వాన్ని సాగనంపారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, ఆది నారాయణ, గాజుల ఆదెన్న, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి నాయకులు దేగల కృష్ణ మూర్తి, నెట్టెం బాలకృష్ణ, తాజుద్దీన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

# జగన్‌రెడ్డి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం

## - వైసీపీ ప్రభుత్వంలో బిసి దళితులపై ఎన్నో దారుణాలు జరిగాయి - దళిత మహిళలపై అఘాయిత్యాల జరిగితే స్పందించలేదు - మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అనంతపురం అర్బన్, జులై 4 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి పులివెంగుల శాసనసభ్యులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు గురించి మాట్లాడడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని, వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో దళిత అమ్మాయిలపై అఘాయిత్యాలు హత్యలు జరిగితే జగన్‌మోహన్‌రెడ్డి స్పందించలేదని అప్పుడు ప్రజాస్వామ్యం ఏమైందని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. గురువారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. సొంత బాబాయిని చంపిన నిందితుల గురించి ప్రజల అందరికీ తెలిసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. 14 కేసులో నింధితుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి నేర చరిత్ర కలిగిన వ్యక్తిని జగన్‌మోహన్‌రెడ్డి వెనకకేసుకుని రావడం దారుణం అన్నారు. 25 లక్షలు ఖర్చు పెట్టి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తాడేపల్లి సమీపంలో ఒక మైనర్ దళిత బాలికలపై అత్యాచారం చేసి హత్య చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ఖండించకపోవడం దారుణమైన విషయం అన్నారు. చంద్రయ్య అనే ఒక బిసి నాయకుడిని నడిరోడ్డు మీద గొడ్డలితో నరికించినటువంటి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 20 సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న నరమేధం 14 కేసులు ఉన్నటువంటి నర హంతకుడు భూ కబ్జాదారుడు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినటువంటి క్రిమినల్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్‌మోహన్‌రెడ్డి సౌమ్యుడు మంచి వ్యక్తి అనడం చూస్తే ఒక నేర చరితుడు ఇంకొక నేరగాడు వెనుకేసుకొని రావడం సిగ్గు చేటు అన్నారు. అగ్రకులానికి చెందిన రామకృష్ణారెడ్డిని జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. తప్ప దళితులపై బిసిలపై దాడులు జరిగినప్పుడు హత్యలు జరిగినప్పుడు వారి కుటుంబాలను జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు పరామర్శించలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని జగన్ వెంటేసుకుని తిరగడం సిగ్గు చేటు అన్నారు. దళితుల పట్ల బిసిల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. దళిత డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో మాస్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అతనిపై దాడి చేసి మానసికంగా హింసించి ఆయన ఆత్మహత్య చేసుకునే ఒడుదకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు పూర్తికాకనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించడం తగదన్నారు. చంద్రబాబు నాయుడు శాంతి భద్రతల కోసం పరితపిస్తూ ఉంటారని అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం జగన్‌మోహన్‌రెడ్డికి తగదు అన్నారు. కొడాలి నాని, పేర్ని నాని, వంశీ టిడిపి వారిపై తీవ్ర విమర్శలు చేసిన ఖండించకపోవడం జగన్ అహంకారానికి నిదర్శనం అన్నారు. అలాంటి వారిని కూడా ఇప్పటికీ టిడిపి ప్రభుత్వం ఎటువంటి విమర్శలు చేయలేదని ఎటువంటి చర్యలు తీసుకోలేదని, టిడిపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని పేర్కొన్నారు. రెడ్ బుక్‌లో నమోదైన వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించిన అధికారులను ప్రజా ప్రతినిధులను చట్టబద్ధంగా న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటామని సందర్భంగా పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

# డొక్కా సీతమ్మ స్పూర్తి అవార్డు అందుకున్న విజయసాయికుమార్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జులై 4 ప్రభాతవార్త

ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ 184వ జయంతి పురస్కరించుకుని గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్, అంతర్జాతీయ శ్రీశ్రీకళావేదిక, ఫిలంత్రోపిక్, ఎంఎస్ఎంఇ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో డొక్కా సీతమ్మ స్పూర్తి అవార్డు 2024 ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన సాయి ట్రస్ట్‌కు లభించింది. ఈ అవార్డును అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన కడుపు నింపు కోవడం కోసమే కష్టపడతారని అన్నదానం ద్వారానే ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నదానికి మించిన మరేదానం లేదని ఒకనవ్యక్తి అన్నదానంతోనే సంతృప్తి పడతారని అటువంటి అన్నదానాన్ని గత 16 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా దాతల సహకారంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్నదానానికి స్పూర్తిగా నిలిచి అంగ్లేయులను సైతం మెప్పించి వారి అభినందనలు పొందిన డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటు చేసినటువంటి అవార్డు మన అనంతపురం జిల్లాకు రావడం అభినందనీయమన్నారు. ఇటువంటి గొప్ప వ్యక్తి పేరు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ప్రస్తావించగా ఆయన అభిమానులతో పాటు యువత పెద్దఎత్తున డొక్కా సీతమ్మ గురించి గూగుల్ లో సెర్చ్ చేయడం జరిగిందన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో నిత్యాన్న దాతగా ఆంధ్ర అన్నపూర్ణగా పేరుగాంచారని ఆయన తెలిపారు. సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయ సాయికుమార్ మాట్లాడుతూ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 2009 జూలై 5వతేదీన మొదలు పెట్టిన నారాయణ సేవ కార్యక్రమం దాతల సహకారంతో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని ఇప్పటి వరకు దాదాపు 80 లక్షల మందికి ఆకలి తీర్చామని ఇటువంటి భాగ్యాన్ని కలిగించిన అన్న పూర్ణేశ్వరున్ని ప్రార్థిస్తూ సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు.



ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విజయసాయికుమార్

# స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు కొనసాగించిన విప్లవ పోరాటం..

## తెలుగు జాతి చరిత్రలో క్రియాశీలక ఘట్టం - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ.. సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అన్నారు. బ్రిటీష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, అనంతపురం డిఎస్పీ టివివి ప్రతాప్, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, సిఐలు దేవానంద్, సుబ్రహ్మణ్యం ఆర్ఐలు రాముడు మధు, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, స్వామినాయక్, గోపాల్, పోలీస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికార సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, ఎస్పీ సిసి ఆంజినేయ ప్రసాద్, జిల్లా పోలీస్ మినిస్టీరియల్ అసోషియేషన్ అధ్యక్షులు గోపి, బి.సూపరిం టెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు

# స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు

పుట్టపర్తి, జులై 04. ప్రభాతవార్త

భారత స్వాతంత్రం కోసం పోరాడిన గొప్పయోధుడు అల్లూరి సీతారామరాజని శ్రీసత్యసాయిజిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజుచిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పి మాట్లాడుతూ, బ్రిటీష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచి ఆయన జరిపిన సాయుధ పోరాటం చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. తన ప్రాణ త్యాగం ద్వారా దేశభక్తి స్పూర్తి నింపారని, జాతీయ వాద జ్వాలలను రేకెత్తించారన్నారు. బ్రిటీష్ పాలకులు దోపిడి దమనకాండలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిపిన తెలుగుజాతి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, ఎఓ సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సైబర్ సెల్ సిఐ హేమంత్‌కుమార్, ఆర్ఐలు చంద్రశేఖర్, వలి, రవికుమార్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కొత్తచట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన :** శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా గురువారం సైబర్ నేరాలు, కొత్తచట్టాలు వంటి వాటిపై విద్యార్థులకుఅవగాహన కల్పించడం జరిగిందనిజిల్లా పోలీస్ కార్లాయ వర్గాలు తెలియజేశాయి. వాహనాల తనిఖీలు, మహిళా పోలీస్ ద్వారా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జిరిగిందని, రోడ్డు భద్రతా నియమాలు తెలియజెప్పి ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనికోరారు.



అల్లూరి సీరామరాజు చిత్రపటానికినివాళులర్పిస్తున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

# బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నియోజకవర్గ సమస్యలపై మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాకలు విచ్చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మను గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని నెలకొన్న పలు అంశాలను ఆమె మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు టిడిపీ సీనియర్ నాయకులు బండారు లీలావతి, జి.సి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

## - నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలి - విద్యార్థి సంఘాల నాయకులు

కదిరి, జులై 4 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్యలు, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, ఎన్ఎస్‌యుఐ నాయకులు చేపట్టిన విద్యా సంస్థల బంద్ గురువారం కదిరిలో విజయవంతం అయింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాబ్‌జాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు ఉపేంద్ర, ఎఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు గణేష్‌లు మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం, అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే సెంటర్‌కు సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవలే విడుదలైన నెట్ పరీక్ష ఫలితాల్లో పేపర్ లీకేజీ జరిగిందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, మరి నీట్ పేపర్ లీకేజీ జరిగిన వారిని దోషులుగా ఒక విద్యార్థి నుంచి 30 నుంచి 40 లక్షలు వసూలు చేసినట్లు చెబుతున్నప్పటికీ నీట్ పరీక్షను రద్దు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, కొందరు విద్యార్తులు అటెండ్ కాకున్నా 720 మార్కులు వచ్చాయన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేసి దక్షిణా దిరాష్ట్రాల ముఖ్య మంత్రులు చెబుతున్న కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతిభ కలిగిన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని మండిపడ్డారు. ఇంటర్మీడియెట్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, ఇతర ప్రధాన డిమాండ్లతో నేడు పిలుపునిచ్చిన బంద్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విజయ్ కుమార్, ప్రదీప్, పృద్విరాజ్, అభిరామ్, టిప్పు సుల్తాన్, దేవలు పాల్గొన్నారు.



బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన దండు శ్రీనివాసులు



పరిటాల సునీతకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు



పరిటాల శ్రీరామ్‌ను సన్మానిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో గురువారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్‌ను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ పరుశురామ్, బెస్త నారాయణ స్వామి, మహ్మద్ గౌస్, ప్రకాష్‌రాయల్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయానికి సియం, డిప్యూటీ సియం, ఎమ్మెల్యే చిత్రపటాలు బహుకరణ

నల్లచెరువు, జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉభిచెర్ల పంఛాయతీలోని గ్రామ సచివాలయానికి స్థానిక టిడిపి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొనెదల పవన్‌కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ల చిత్రపటాలను పంఛాయతీ కార్యదర్శి గంగాధర్‌కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం అని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సా రెడ్డి, బయారెడ్డి, మున్నా, రామకృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉభిచెర్ల గ్రామ సచివాలయానికి చిత్రపటాలను అందజేస్తున్న స్థానిక టిడిపి నాయకులు

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పర్సనల్ సెక్రెటరీగా మధుసూధన్

అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఓఎస్‌డి/పర్సనల్ సెక్రెటరీగా ధర్మవరం మాజీ ఆర్డిఓ మధుసూధన్ నియమితులయ్యారు. కరోనా సమయంలో ధర్మవరంలో విశిష్ట సేవలు అందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి ఆయన పుష్పగుచ్చాలు అందజేశారు.



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మధుసూధన్

# వ్యాపారులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు

అనంతపురం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త

జుపభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ వస్తువుల క్రయ విక్రయాలు జరపరాదని ప్రభుత్వ ఆజ్ఞలను పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి షాపు యజమానులను హెచ్చరించారు. గురువారం క్లాక్ టవర్ వద్ద వున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నిర్వాహకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం ఖచ్చితంగా అమలు చేయాలని ప్లాస్టిక్ రహిత నగరంగా అనంత నగరాన్ని రూపొందించాలని ఇందుకు ప్రతి ఒక్క షాపు నిర్వాహకులు సహకరించాలని వారిని కోరారు.